కథానాయకత్వం

వాయుగుండం

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని రేడియో చెప్పగానే కేకలేసివచ్చి రోహిణి ఆగ బయటబాల్కనీలో కూర్చుంది మేడకి కిందుగా కొంచెం దూరంలో ప్రవహిస్తున్న గోదావరిని చూస్తూ ఆలోచిస్తూంది బహుశా ఆప్రవాహం లాగే పడుచు పోతున్న తన యౌవనం ఆమె స్మరణకు వచ్చివుంటుంది ఆమెకళ్ళు రెప్ప వేయకుండా ఆనీటివైపే చూస్తున్నాయి అప్పుడే ఉదయిస్తున్న చంద్రుడలలలో ఊయ్యాలలూగుతున్నాడు విరహిణులకు వితరితువులకు శత్రువుసమానుడైన చంద్రుని చూడాలని ఆమెకెంతమాత్రం లేదు అలాగే చూడకుండా యెంతకాలంనుంచో గడుపుకుంటూ వస్తోంది ఈనాడు చంద్రుడు తన వంతట తానే అగుపించేడు ఒకసారి చూసేక రోహిణిదృష్టి మరలడంలేదు చల్లటిగాలి ముఖానకొట్టి మత్తెక్కిస్తోంది 'పాంజ్ భయే ఘర్ ఆవో సజనవా, పాంజ్ భయే ఘర్ ఆవ్' (సాయంత్రమైనది ఇంటికి రా, ప్రియుడా) అని ప్రక్కయింటి బెంగాల్ ప్రొఫెసరుగారి కూతురు నితారతో గొంతుకలిపి పాడుతూంది రోహిణి కొయ్య బొమ్మలా కూర్చుని ఆలోచిస్తూంది

నిజంచెప్పాలంటే బంగాళాఖాతంలో ఈ వాడేర్పడ్డ వాయుగుండం రోహిణి మనస్సులో యేవాడో యేర్పడింది భర్తవ్యాపారార్థం విదేశాలకెళ్ళి రెండేళ్ళయింది రెండు నెలలకోసారి ముక్తసరిగా మూడు మాటలు రాస్తుంటాడు తాను వస్తున్నానని గాని, ఆమెను రమ్మనిగాని యెన్నడూ వ్రాయడు తన చింత అయనకుంటేగా! పైగా ఆయన మనస్తత్వం పెళ్ళి కొత్తలోనే తెలిసింది 'నాడబ్బు చూసి నన్ను పెండ్లిచేసుకున్నావు నాదగ్గర డబ్బుంది నాకు లోటేమిటి?' అని నిర్లక్ష్యగమనంగా అనేసేడు అవును రోహిణి కూడా ఆమాటలలో సత్యాన్ని తెల్పుకుంది ఆమె వెంకట్రావు అందచందాలనూ, ప్రతిభా వ్యుత్పత్తులనూ చూసి పెండ్లాడలేదు అతని వంతకు ముందు ప్రేమించనూలేదు అతనినసంచూసే పెండాడింది లేకపోతే ఏనాడో జారాయణరావుని కట్టుకుని సుఖపడేది ఏ దెలాగైనా, జరిగిన దానికి విచారించక, సంఘంముందు తలవాల్చి ఆమెరోజులు గడుపుకుంటూంది కాని ఆమె గడవడంలేదు ఆస్తమయం ఆమెనుతపనపెడుతుంటాయి — యౌవనం సుఖంలేనిదాలు చెవులో గిలకురుమంటూ

ఎవరో కేడుమెట్లు ఎక్కుతున్నారు. రోహిణి వెనుతిరిగిచూసింది జారాయణరావు మరెవరూకాదు అతనేపాపం, తన్నంటి పెట్టుకున్నట్లు పాయంత్రంపూటవచ్చి కొంత దుఃఖాన్ని పంచుకుని వెళ్లిపోతాడు ప్రక్క కుర్చీలోకూచుంటూ జారాయణరావు "మీ అన్నగారేరీ?" అన్నాడు

"లేదు బందరువెళ్లేడు రేపుపాయంత్రం వస్తాడు" అంది

"అయితే రోహిణీ! వంటరిగావున్నావా" అన్నాడు.

"ఏం, అలాగడుగుతున్నారు" అంది రోహిణి ప్రశ్నార్థకంలా చూస్తూ

"ఏమీలేదు ఇంత పెద్దఇంట్లో వంటరిగా వున్నావా పాపం, భయంలేదా అని" జారాయణరావు

"భయపడి చేసేదేముంది? ఆపైన మా చెల్లెలువుంది ఇప్పుడే నిద్రపోతోంది" అంది రోహిణి

"నువ్వు కూడా వెళ్లలేకపోయావా నిద్ర మా!"

"నే వెడితే పాపం మీరెవరిని పలకరించి వుండురు" అంది రోహిణి కొంచెంకొంచెంగా

జారాయణరావు నోరు పులకరించింది తనతో రోహిణి ఎన్నడో కాలేజీదినాలలో అలా పరిహాసాలాడేది ఆమె పెండ్లి జరిగిపోయేక ఎన్నడూ ఆమె జారాస్థితిలో చూడలేదతడు! ఎల్లాగో మళ్లీ అందుకుని!

"రోహిణీ! వెంకట్రావు ఉత్తరాలు రాస్తున్నాడా? క్షేమమేనా?" అన్నాడు

"ఆయన క్షేమమే జారాయణరావు" అంది రోహిణి

"ఆయనకు వ్రాయడం మానుకుని చాలకాలమైంది" అంది రోహిణి

"ఏం అక్కా! అలావున్నావేం? భయం వేసిందా వంటరిగా వున్నందుకు?" అంది శ్రీదేవి

"భయంగా మాత్రం వుంది వంటరిగా వున్నందుకు కాదులే" అంది రోహిణి

"వునులే వంటరిగా ఎందుకుంటావు బావ యెప్పుడూ నీ మనస్సులో నే వుంటుందగా" అంది శ్రీదేవి రోహిణి కళ్ళంట నీళ్లు జలజలా కారేయి "నాకొంపలో నాగాలేదు పడుకుంటాను అన్నంతిని రా" అంటూ రోహిణి మందంమీద వొరిగింది నిద్రమాత్రం పట్టడంలేదు శ్రీదేవి అన్నంతిని వచ్చి అక్క ప్రక్కన్ నే పడుకుంది అయిదునిముషాలలో నే ఆమెకు నిద్రపట్టింది రోహిణికి నిద్రరావడంలేదు చెల్లెలి సుఖం వ సందిని ఆమెలో ఏదో పవిత్రతకనబడుతూంది వానికారణం ఏమిటి? తనలో లోపించినదేమిటి? ఇలా వ్యక్తి వ్యక్తుల ద్వంద్వయుద్ధంలో సలిగి సలిగి ఆ నిస్సహాయు ఏ రెండు గంటలకో కళ్లుమూసింది

ఉదయం నాలుగు గంటలకే లేచింది రోహిణి దన్నీరు స్నానంచేసింది ఇష్టదేవతని ప్రార్థించుకుంది తన కార్యంనాడు పెట్టిన ఎర్రని పట్టుచీర కట్టుకుంది పెద్ద కుంకుమబొట్టు పెట్టుకుంది శ్రీదేవి లేచి అక్కయ్యను చూసి స్థైర్యపోయింది ఆమె ముఖంలో ఎక్కడా సంతోషచిహ్నాలు లేవు ఏదో గంభీరత ఇంకా దీర్ఘంగా చూస్తే భయంకూడా కలుగుతూంది

"ఏం అక్కా! పొందరాదే లేచేవు ఎక్కడికేనా ప్రయాణమా?"

"అవును"

"ఎక్కడికి? నాకు చెప్పితేదేం?"

"పడుతూంటే అలాగ అడగకూడదమ్మా! పని జరగదంటారు" అంది రోహిణి శ్రీదేవి తిరిగి ప్రశ్నించలేదు

జారాయణరావు ఎనిమిది గంటలకే వచ్చేడు అప్పటికి శ్రీదేవి స్నానాలగదిలో వుంది సరాసరి రోహిణి ఎదురయింది తన కి ఆమె ఆకారం వింతగా వికృతంగా వుంది అలాగ వుంటుందని అతడనుకోలేదు అందంగా అలంకరించుకుని మధుర స్మృతులలో మైమరచి వుంటుందని భావించుకున్నాడు. ఎలా? "ఏమిటి రోహిణీ! విశేషాలు" అన్నాడు. ఆమెలో ఉద్రేకం ఎక్కువయింది శరీరం కంపిస్తూంది "ఏం జ్వరంగావుందా? డాక్టరుకు కబురంపనా?" అన్నాడు జారాయణరావు

"పంపుగువుగాని ఒకమాటకి జవాబు చెప్పు" అతని రోహిణి అతడు కంపించేడు ఆమె అంతికుముందెన్నడూ తన్ను ప్రథమ పదనంలో సంబోధించలేదు కానిప్పుడు

"సుఖజీవిత ప్రమాణమెంతి?" అంది రోహిణి ధీకరంగా

"ఎంతేమిటి? జన్మాంతంవరకూ సుఖాన్ని మూటగొనవచ్చు అన్నాడు జారాయణరావు

అయితే నువ్వు నిన్న చెప్పిన మాటలు అబద్ధమేనా?" అంది రోహిణి

"ఏనిటి?"

"సుఖజీవితం తుణికమేనని, ఆ తుణం పోగొటుకోరాదని"

"అవును ఆమాట నిజమే అన్నాడు జారాయణరావు

"అయితే నీ మనుగుతుణం గడిచింది. సుఖమనుభవించేవుగదా! ఇక మరణానికి సిద్ధపడ్డావా?" అంది రోహిణి

"అదేమిటి రోహిణీ! వింతగా మాట్లాడుతున్నావు అన్నాడు భయపడుతూ రోహిణి జవాబు చెప్పలేదు దండితాడితభుజంగంలా లేచి చీర కుచ్చెళ్లలో దాచిన బాకు రుళిపించింది జారాయణరావు బలంగా ఆమె చెయ్యి పట్టుకున్నాడు బాకు లాక్కున్నాడు రోహిణి స్మృతితప్పిపడిపోయింది ఇంతలో శ్రీదేవి వచ్చి కెవ్వున కేకవేసింది ప్రక్కయింటి బెంగాలీ ప్రొఫెసరు వచ్చి జారాయణరావుని కౌగిలించుకు పట్టుకున్నాడు

జారాయణరావుమీద హత్యప్రయత్నం నేరానికి కేసు నడిచింది రోహిణి జడ్జీల లంతో "నన్నితడు హత్యచేసేడు నేనే ఎతికారం చెయ్యాలనుకున్నాను" అని ఓసారి, "నే నితన్ని ప్రేమిస్తున్నాను, విడుదండి పెళ్లి చేసుకుంటాను" అని ఓసారి చెప్పింది, కోర్టువారు ఆమె మతి స్థిరంలేనిదని రూఢి చేసుకున్నారు జారాయణరావూ జడ్జీలంలో ఏమీచెప్పలేదు తానునిర్దోషినని,రోహిణిని కలలోకూడా బాధించలేదనీచెప్పేడు నిజానిజాలెవరికీ తెలియలేదు జారాయణరావుకి మూడేళ్ళు కఠిన శిక్ష విధించి నిశాఖపట్నం పంపించేరు కోరువారు

రోహిణినికూడా పెనుగూరు పిచ్చి ఆసుపత్రికి పంపించేరు బంధువులు ఆమర్నాడే పెద్దతుపాను ప్రారంభమయింది బంగాళాఖాతంలోని వాయుగుండం మూలంగా

పెనరోజుల తర్వాత వెంకట్రావు తిరిగి వచ్చేడు ముగ్గురునిజాతీయ యువతుల వలల్లో పడి సర్వం నాశనం చేసుకుని చేతులూ కాళ్లూ తీసుకు వచ్చేడు ఇంటికి వచ్చి రోహిణితో వయసా సుఖంగా కాలం గడపాలనుకున్న వెంకట్రావు విషయాలు విని విస్తుపోయేడు అతని పని పులిమీదపుట్ర సామ్యమయింది అతన్ని శ్రీదేవి తప్ప యెవ్వరూ ఆదరించడం లేదు అక్కమీద ప్రేమే బావమీద జాలిగా మారి ఆమె అతనికి సేవ చేస్తూంది అతడూ ఆమెకు కృతజ్ఞత వెలిబుచ్చుతూ బుద్ధిగా పడుచు కుంటున్నాడు తీరిక సమయాల్లో యిద్దరూ రోహిణిని తలపోసుకుంటారు ఒక పాయంత్రం యిద్దరూ రెంగనగూరుకు ప్రయాణ మవుతుండగా రెంగనగూరే యెదురొచ్చినట్లు టెలిగ్రాంవచ్చింది ఇప్పు చూసుకుని కుర్చీలో కూలిపోయేడు వెంకట్రావు వెనకనుంచి చూచి బావభుజాల మీద వ్రాలిపోయింది శ్రీదేవి రోహిణి మనోవ్యాధితో మరణించింది—

మూడు నెలలు గడిచేయి శ్రీదేవి వెంకట్రావూ కలిసి మెలిసి వున్నారు వెంకట్రావుకు మరదలు ముఖంలో కనబడుతుంది ఒకనాటి పాయంత్రం నిండు చందురుడు పండు వెన్నెల లొలకబోసే దలవిలేళ వెంకట్రావు శ్రీదేవిని తీసుకుని గోదావరి గటున ఇసుక తిన్నెలమీదికి వెళ్ళేడు ఆమె శ్రీండపడుకుని పైనున్న చంద్రుని చూస్తూంది వెంకట్రావు ప్రక్కనే కూర్చుని గడ్డిపరక కొరుకుతూ శ్రీదేవివైపే చూస్తున్నాడు ఆమె పమిట గాలికి రెపారెపా కొట్టుకుంటూంది దాని అడుగున దాగిన తెల్లని పొట్ట మీద ముడుతలు గోదావరి యిసుక తిన్నెలమీద విడిచిన తరంగ ముద్రలా కున్నాయి ఆమె కళలో చంద్రుడు ప్రతిబింబిస్తున్నాడు వెంకట్రావుకి రోహిణి తిరిగి వచ్చినట్లయింది వొళు తెలియక "రోహిణీ!" అన్నాడు శ్రీదేవి అదిగిడి "ఏం బావా! అక్కయ్య జ్ఞాపకం వచ్చిందా?" అంది జాలిగా

"అవును శ్రీదేవీ! నా భాగ్యరాశి నీ ద్వారా నాకు దర్శన మిచ్చింది అంగీకరించు నిన్ను నా రోహిణిగా చూసుకుంటాను"

"అక్కయ్యను విడిచినట్లు విడిచి వెళ్లనంటే"

"ఎన్నటికీ వెళ్లను నువ్వు నాభాగ్యదేవతవు - నా రోహిణివి"

"ఎలా నమ్మడం" అంది శ్రీదేవి శ్రీ సహజమైన వంపాంతో

"నమ్ము తా గోదావరి సాక్షిగా చెబుతున్నాను నిన్ను ప్రేమిస్తున్నాను" అన్నాడు వెంకట్రావు

"నే చూడం లేదులే" అన్నట్లు చంగ్రుడు మబ్బు చాటున దాగేడు "నే వినడం లేదులే అన్నట్లు గోదావరి హోరుమంటూ ప్రవహిస్తూంది శ్రీదేవి లేచి బలుదిక్కులా చూసింది రైలు రావడానికి బ్రిడ్జిమీద ఎర్ర దీపం పచ్చదీపంగా మారింది

"శ్రీదేవీ! ప్రేయసీ" అన్నాడు వెంకట్రావు

"బావా! నా మంచిబావా" అంటూ శ్రీదేవి అతన్ని పెనవేసుకుంది

శ్రీదేవికీ వెంకట్రావుకీ పెండ్లి జరిగిన రెండేళ్లకి ఆడపిల్ల పుట్టింది పలకలుగా కనక 'రోహిణి' అని పేరు పెట్టుకున్నారు మళ్లీ వెంకట్రావు చేతిలో ధనం మమ్మురంగా తిరుగుతోంది జారాయణరావు కారాగృహం నుంచి తిరిగి వచ్చేసేడు. బాగా మారిపోయేడు రోహిణి మరణవార్త అతని కంటికన్నా ముందే తెలిసింది ఆమె విషయ మతడెవ్వరితోనూ ప్రస్తావించడు. చెప్పినా తెలియని ప్రపంచం ముందు మాట్లాడక పోవడమే పరోత్తమము!!

తన కాలాన్ని "రామా, కృష్ణా" అనకుంటూ గడుపుకొంటున్నాడు

ఒకనాటి పాయంత్రం శ్రీదేవీ, వెంకట్రావూ పాపపాడిస్తూ బాల్కనీలో వున్నారు జారాయణరావు కూడావచ్చి 'రోహిణీ' అని పాప పంగుపన్నాడు పాప ఆకాశంమీదకు వేలు చూపింది "నీ రోహిణి అక్కడుంది" అన్నట్లు జారాయణరావు పైకి చూసేడు ఆకాశవాణి ఏదో అన్నట్లు వినిపించి దతనికి "రండి నేనిక్కడున్నాను మానవసమాజపు కారాగృహంలో ఎందుకల్లాడుతారు? మీరోజసమే ఎగురుచూస్తున్నాను' జారాయణరావు కళ్లంట రెండుశ్రుబిందువులు రాల్చి కొయ్యబారిపోయేడు

"అమ్మాయిని పుచ్చుకోండి-అదేమిటి అలా వున్నాడాయన" అంది శ్రీదేవి వెంకట్రావు పిల్లని తీసుకొని అతన్ని తేరిచూసేడు హాంఫలేచిపోయింది. లోపలకి రండి రేడియో పలుకుతూంది "బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడ్డది కోస్తా జిల్లాలకు హెచ్చరిక"

ఆగోలకట్టేద్దూ నే డాక్టరుని తీసుకు వస్తాను నువ్వెళ్ళి ప్రొఫెసరుగారి యింట్లో వుండు అన్నాడు వెంకట్రావు

వాయుగుండం ఫలితంగా తుపానుదీచింది

అతర్వాత ప్రశాంతతకూడా అమరింది శ్రీదేవి వెంకట్రావూ పిల్లా పాపలతో టిహాయిగా కాలంగడుపు తున్నారు ఇంతకి నోట్లో మన్ను పోసుకుపోయింది రోహిణి మాత్రమే ఆమెకి మాత్రమేం? తనతో తన వలచిన జారాయణరావును కూడా నిర్భయంగా తీసుకుపోయింది మానవసంఘమే పేచ్చి ఆ సుపత్రికం చి, కారు కారాగృహంనంచి

నోటీసు

విజయనగరం ఎస్టేట్సు ఎబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

O P No 818 of 1950

పిటీషనరు: శ్రీ రాణి లక్ష్మీ చెలయ్యమ్మ రావు బహద్దరు జమీందారిణిగారు అనే రాణియమ్మగారు

రెస్పాండెంట్లు (1) శ్రీ రాజా సర్, రావు స్వేతా చలపతి రామకృష్ణంగారావు బహద్దరు జమీందారుగారు KCIE బొబ్బిలి (2) శ్రీ రాజా శ్రీరావు గోపాలకృష్ణంగారావు బహద్దరు జమీందారు

బొబ్బిలి యస్టేటుకు చెందగలదు

లకు గాను పై ట్రిబ్యునల్ వద్ద దిపాజిటు కాబడిన అడ్వాన్సు కౌంటర్ సెక్యూరిటీ సొమ్ములో మరియు పిటిషనరుకు రెస్పాండెంట్ల వల్ల కావలసిన ట్రస్టు సొమ్ములో 4 00 000/- నిర్ధారణ పర్చి కమిటీ యివ్వవలసినదిగా మద్రాసు అక్టు 26 of 1948 యొక్క 42, 45 (8) & 46 శెక్షనుల ప్రకారం పిటిషను ఈ నెలలో పిటిషను దాఖలు చేయగా విచారణ నిమిత్తం 29—1—1951 తేదీకి విజయనగరం మహాలంలో వాయిదా వేయబడియున్నది గనక రెస్పాండెంట్లు గాని, ఇందుకు సంబంధించిన తదితరులు గాని తమకు గల ఆక్షేపణలు తెల్పుకునేది

దంటు శ్రీనివాస శర్మ,
పిటిషనరు తరఫు అడ్వకేటు,
విజయవాడ.

8-1 51



సంక్రాంతికి ప్రతిభా వారి ముచ్చటైన మూడు చిత్రాలు.....

స్వప్నసుందరి

శ్రీలక్ష్మమ్మ కథ.

బాలరాజు

ప్రొడ్యూసర్, డైరెక్టర్... జి. బలరామయ్య

పూర్ణ రిలీజ్...

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty St, G T Madras.